

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట
సోమవారం 18 నవంబరు 2024

# పరీక్ష కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మికతనికి




మిగతా 5లో

## రైతు సంక్షేమమే ధ్యేయం

-కొనుగోలు కేంద్రం పరిశీలనలో ఎమ్మెల్యే



మిగతా 5లో

## కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ



గ్రూప్ -03 పరీక్షలకు , సమగ్ర కుటుంబ సర్వే కు విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో

## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ : జిల్లా కలెక్టర్ మను చౌదరి



మిగతా 4లో

## అందోల్ లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ప్రారంభం



మిగతా 7లో

## పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన : పోలీస్ కమిషనర్ అనురాధ

- జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలు - పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు - సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు

మిగతా 5లో



సూర్య
www.suryaa.com
సోమవారం
18 నవంబరు 2024

# తూప్రాన్ లో 13వ వార్డులో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభం

**-గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి పనులను చేసి చూపిస్తాం -ప్రజా అవసరాల కోసం ప్రజల సమస్యలను -పరిష్కరిస్తాను బిఅర్ధరాత్రి ఫోన్ చేసిన బిస్పందిస్తాను ప్రజా అవసరాల కోసం - కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠంగా చేపడుతున్న అభివృద్ధి పనులు :మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ**




తూప్రాన్ :మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 13 వ వార్డు పాత మున్సిపల్ పక్క సూర్య నగర్ కాలనీలో ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు, తూప్రాన్ పట్టణంలో గత పది సంవత్సరాల నుండి అభివృద్ధి సూర్య నగర్ కాలనీ జరగలేదు మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి ఆధ్వర్యంలో నూతన సి సి రోడ్డు పనులను ప్రత్యేక దృష్టి సాధించి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో తూప్రాన్ పట్టణంలోని సిసి రోడ్లు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు, వార్డులో సమస్యలు ఉన్న ప్రజల దగ్గరకు వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు నేత మహేందర్ ఒడ్డి, కుమ్మరి రఘుపతి, నాగరాజు గౌడ్, ఉమర్, అనిల్ కుమార్ , రవీందర్ గుప్తా కౌన్సిలర్లు రెడ్డి,శ్రీశైలం గౌడ్, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, పట్టణ ప్రజలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనుల్లో అలసత్వం ఎందుకు?

**- సిసి రోడ్ల వ్యర్థాలు రోడ్ల పైనే వదిలేయడం తో ప్రమాదాలు - అధికారులపై ఆగ్రహంవ్యక్తం చేసిన : ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మిషన్ భగీరథ పేరుతో సి సి రోడ్లన్నీ తవ్వేసి రోడ్లపైనే సీసీ రోడ్ల వ్యర్థాలు హెచ్ఎం డబ్ల్యూ కాంట్రాక్టర్లు సీసీ రోడ్ల వ్యర్థాలు వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి ఆదివారం ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆయన స్థానికులతో కలిసి లక్ష్మీ నగర్ లో పర్యటించారు గత 9 నెలల నుండి మిషన్ భగీరథ పేరుతో లక్ష్మీ నగర్ లో సి సి రోడ్లన్నీ తవ్వేశారని తవ్విన తర్వాత రోడ్లపైన రోడ్డుకు సంబంధించిన సి సి వ్యర్థాలను అలాగే వదిలేశారని దీంతో స్థానికులు, పాదాచారులు, ద్విచక్ర వానాదారులు,విధుల కు వెళ్లే కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని పాపాన పోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్ ఉండటం తో బీ ఆర్ ఎస్ కు చెందిన మున్సిపల్ చైర్మెన్ ఉండటం తో అభివృద్ధి కి నిధులు కేటాయించడం లేదని నిజానికి ఇక్కడ ఇంటి పన్నులు సైతం ఎక్కువగా ఉన్నాయని, లక్ష్మి నగర్ పట్ల చిన్నచూపు చూస్తు అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టడం లేదని ఆయన మండిపడ్డారు. అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ఇంత జరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు.మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడారు.రెండు రోజుల్లో రోడ్డు పైన ఉన్న వ్యర్థాలను తొలిగిస్తామని హామీ ఇచ్చి మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ కౌశిక్ ను అక్కడ కి పంపించారు.వర్క్ ఇన్స్పెక్టర్ కౌశిక్ వ్యర్థాలను పరిశీలించారు. త్వరలోనే సి సి రోడ్ల వ్యర్థాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాండు, గోపి, కైఫ్, రాజు,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టిన సిరూర్ గ్రామస్తులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలంలోని సిరూర్ చౌరస్తా వద్ద రోడ్డు బాగు చేయాలని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు అల్లాదుర్గం మెటల్ కుంట పరిధిలో ఉన్న రోడ్డు బ్రిడ్జి నుండి మైహిబత్ పూర్ గ్రామం వరకు గత రెండు సంవత్సరాలుగా రోడ్డు పనులు చేపట్టడం జరిగింది కానీ రెండు సంవత్సరాలు పూర్తి అయిన రోడ్డు మాత్రం పూర్తి కాలేదు రోడ్డుపై కంకర వేసి సదరు కాంట్రాక్టు వదిలేశారు డాంబర్ వేయకుండానే వదిలేశారు పూర్తి కాకపోవడంతో ఇళ్లల్లో మరియు హోటల్లో పంట పొలాలలో దుమ్ము ధూళి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చుట్టూ గ్రామ ప్రజలు ఆదివారం నాడు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు జహిరాబాద్ రూలర్ సిఐ హనుమంతు సంఘటన స్థలానికి చేరుకుని వారితో మాట్లాడారు ఈ సందర్భంగా పై అధికారులతో మాట్లాడిన సీఐ హనుమంతు వారం రోజుల్లో రోడ్డును మరమ్మతులు చేపట్టడానికి పై అధికారులకు నివేదిక



పంపుతామని తెలిపారు మరియు వారం రోజులో రోడ్డు మరమ్మతులు చేయని యెడల మళ్లీ ధర్నా నిర్వహిస్తాం అని స్థానికులు తెలిపారు

## హజ్రత్ గౌస్ అజామ్ దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న

### మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీ లో హజ్రత్ గౌస్ అజామ్ దస్తగిర్ దర్గా లో గ్యార్మి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం గ్యార్మి ఉత్సవ కమిటీ సభ్యులు కౌన్సిలర్ చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు,గౌస్, ఫాసీల్, ఖాధీర్, అఫ్రోజ్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయములో విద్యార్థులకు

### ఉపన్యాస పోటీ



సంగారెడ్డి మేజర్ న్యూస్..జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం యందు ఈ కార్యక్రమంను గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి.అంజయ్య , గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర సమక్షంలో వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు" పాఠశాల స్థాయి విద్యార్థులకు "వాతావరణ కాలుష్యం %-% కారకాలు దాని ప్రభావం" అనే అంశం పై "ఉపన్యాస పోటీ" నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వారి వేంట ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి, సావిత్రి, మంజుల పాల్గోన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

### మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్ర రెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాలయాపన చేయకుండా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఇంజనీరింగ్ విభాగం ఏఈని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు టి.భాస్కర్, కాలనీవాసులు, శ్రీధర్ రెడ్డి, స్థానిక మహిళలు, పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా సదర్ సమ్మేళన కార్యక్రమం

**- పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో శనివారం రాత్రి లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్ బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్ సమ్మేళనాని నిర్వహించిన యాదవ సంఘం సోదరులను అభినందించారు. యాదవ సోదరులు పోతులతో చేయించిన నృత్యాలు అందరినీ అలరించాయి. యువకులు తీన్మార్ స్టెప్పులతో పోతులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్, మంబిగారి ఆంజనేయులు, నాగరాజు, నాసర్, అప్పి, అరుణ్, వాజిద్, గణేష్, షారుక్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో బాలిక ఆత్మహత్య



జిన్నారం మేజర్ న్యూస్:మె-బైల్ పోన్ చూడవద్దని తల్లి మందలింపు తో ఓ బాలిక మనస్తాపం తో ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన బొల్లారం మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొల్లారం లోని వినాయక నగర్ లో చోటు చేసుకుంది.పోలీసులు తెల్పిన వివరాలు ప్రకారం బొల్లారం వినాయక నగర్ కు చెందిన మన్నూ సింగ్ పింకీ దేవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు.చిన్న కుమార్తె జియా కుమారి( 14 ) 8 వ తరగతి చదువుతోంది.శనివారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో మొబైల్ పోన్ లో ఆటలు ఆడటం తో తల్లి పింకీ కుమారి మొబైల్ చూడవద్దని మొబైల్ లాక్కుంది.అనంతరం తల్లి పింకీ కుమారి ఇంటి పనుల్లో నిమగ్నమైంది.బాలిక బెడ్ రూం లోకి వెళ్లి మనస్తాపం తో చీరతో ఉరి వేసుకుందని కాసేపటికి తల్లి తలుపు తీయమని కోరడం తో తలుపులు తీయలేదు.అనుమానంతో కిటికీలు తెరచి చూడటం తో ఫ్యాను కు చీర తో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించడం తో తలుపులు బద్దలు కొట్టి నగరం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి తొమ్మిదిన్నర గంటల మృతి చెందినట్లు తెలిపారు.బాలిక తండ్రి మన్నూ సింగ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రాములు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు



కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్ : సీఎంఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు మండల పరిధిలో చిన్న కిస్టాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ పలు సామాజిక కార్యక్రమాలు ముగింపు సందర్భంగా కుకునూరు పల్లి మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆర్గనైజర్లు సీఎంఆర్ కళాశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులకు సన్మానించి మేమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర నాయకుడు దారం గురువారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల రాములు విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు నందకిషోర్ శర్మ లు పాల్గొని వారి చేతుల మీదుగా మెమొంటోస్ అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఏడు రోజులపాటు గ్రామంలో సర్వే స్వచ్ఛభారత్ మెడికల్ క్యాంపు వృద్ధులతో పరస్ప అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజల తరపున వాలంటరీలకు కాలేజీ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాజిరెడ్డి గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ మండల కోశాధికారి రమేష్ గణేష్ రెడ్డి రెడ్డి సంఘం అధ్యక్షుడు దుర్గా రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అభినందన పత్రాలు అందజేత

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రతి నెల ప్రగతి చక్రం అవార్డు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున స్థానిక ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా హాజరైన మెదక్ రీజినల్ మేనేజర్ ప్రభులత చేతుల మీదుగా సిద్దిపేట డిపోలో 23 మందికి,దుబ్బాక డిపోలో 23 మంది కార్మికులకు అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశానుసారం ప్రతినెల ప్రగతి చక్రం అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 2024 మాసం యొక్క అవార్డు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతినెల తన వృత్తిలో మంచి ప్రతిభ కనబరిచి, సంస్థను లాభాల బాటలో ప్రయాణింప చేయుటకు కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తన వృత్తిలో నైపుణ్యం కనపర్చి సిద్దిపేట, దుబ్బాక డిపోలను లాభాల బాటలో పయనింపజేయుటకు కృషి చేయాలని కోరినారు. శుభ కార్యాల సమయంలో ప్రజలు ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో పల్లె వెలుగు,ఎక్స్ప్రెస్,డిలక్స్ అన్ని రకాల అద్దె బస్సులపై భారీగా తగ్గించడం జరిగిందని ఇట్టి




విషయాన్ని ప్రయాణికులకు తెలియజేసి బస్సులు తీసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి, మెకానికల్ ఇంజనీరు రంజిత్ కుమార్, దుబ్బాక ఎస్ టి ఐ కనకలక్ష్మి, సూపర్వైజర్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అరుణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం పట్టణం లోని ఐదుగుడిల పోచమ్మ ఆలయం పకన్న ప్రభుత్వ పాఠశాలలో నలగండ్ల వీరభద్రయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా అరుణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో శ్రేష్ఠ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్‌లి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నల్లగండ్ల ఎన్ నర్సింగ్ గౌడ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నలగండ్ల స్పందన మాట్లాడుతూ ఈరోజు మ అమ్మ గారైన అరుణ పేరుతో ఈ సేవ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. అందులో భాగంగా మ నాన్న విర భద్రయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలకు ఎలాంటి సమస్యలున్న మ హాస్పిటల్ లో నిరు పెదాలు కూడా వైద్యం చేసుకునే సౌకర్యం ఉందని కావున ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరానికి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, నరేందర్ రెడ్డి, భిక్షపతి యాదవ్, రాగం రమేష్ యాదవ్, బైకన్ సాయిలు యాదవ్, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ గుంతలు

## మార్కెట్ మెయిన్ రోడ్ లో ఉండడం గమనార్థం - పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ



కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మార్కెట్ మెయిన్ బజార్ డ్రైనేజీ గుంతలుగా మారి,ప్రమాదాలకు కేరఫ్ గా మారింది.గ్రామ ప్రజలు టూ వీలర్ కారుపై పోదామంటే ప్రాణం అరచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తుంది. ఇదివరకు ఎన్నో ప్రమాదాలు జరిగి, తీవ్రగాయాలకు గురయ్యారు. డ్రైనేజీ పగిలిపోవడంతో మరమ్మతులు చేపట్టగాపోను గుంత చుట్టూ పెద్ద పెద్ద రాళ్లు గుర్తుగా పెట్టిన గ్రామపంచాయతీ సిబ్బంది. గుర్తుగా పెట్టిన రాళ్ళను రాత్రి సమయం టూ వీలర్ ఢీకొని గతంలో ముగ్గురు ప్రమాదానికి గురయ్యారు. ప్రతి శుక్రవారం ఇతర గ్రామాల నుండి వేలమంది మార్కెట్ కూరగాయలకు వచ్చి, చిరు కూరగాయల వ్యాపారులు సైతం తీవ్రకు ఇబ్బందుల గురవుతున్నారు. కూరగాయల వ్యాపారులు వాపోతున్నారు. ఏమాత్రం పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు, తైబజార్ పై ఈ సంవత్సరం ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఆరు నెలలు గ్రామపంచాయతీ సిబ్బంది వసూలు చేసినప్పటికీ ఆ డబ్బులు కూడా గ్రామపంచాయతీ అకౌంట్లో వేసి మరో ఆరు నెలల గడువు ఉన్నందున ఒక లక్ష 40 వేల రూపాయలకు ఓ ప్రైవేటు వ్యక్తి కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. కాంట్రాక్టు వ్యక్తి నుండి ఒకేసారి డబ్బులు తీసుకొని గ్రామపంచాయతీ అకౌంట్లో వేసుకుని ఏమీ లేనట్టుగా చందంగా తయారైంది. పంచాయతీరాజ్ వ్యవస్థ అకౌంట్లో వేసుకోవడం తెలుసు కానీ డ్రైనేజీ మరమ్మతులు మాత్రం శూన్యం ఇకనైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దూల్మిట్ట విద్యుత్ ఏ ఈ గా రాజు బాధ్యతల స్వీకరణ



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండల విద్యుత్ ఏఈ గా కె రాజు బాధ్యతలు స్వీకరించారు. దూల్మిట్ట విద్యుత్ ఏఈ గా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై పఠాన్ చెరువు కి వెళ్ళగా ఆయన స్థానంలో దుబ్బాకలో సబ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న రాజు ఉద్యోగొన్నతి పై దూల్మిట్టకు రావడం జరిగింది. ఏ ఈగ బాధ్యతలు స్వీకరించిన రాజును చేర్యాల ఏడిఈ వెంకట్ గౌడ్ తో పాటు సంస్థ ఉద్యోగులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో లైన్మెన్ లు ప్రభాకర్, సుధాకర్, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పోతరాజు లింగం, తదితరులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గుగ్గిళ్ళ గ్రామానికి చెందిన చెప్యాల భాగ్య ఇటీవల గుండె పోటుతో మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ పరామర్శలో బీజేవైఎం మండలాధ్యక్షుడు తూము రమేష్,మండల కార్యదర్శి మహేందర్,నాయకులు బోయిన హరీష్,కొంకటి గణేష్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదంలో తీవ్ర గాయాలతో యువకుడు మృతి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం కు చెందిన రితీష్ కుమార్ జైస్వాల్ బైక్ పై నుంచి పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బొల్లారం సిఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల శుక్రవారం 15వ తేదీన బొల్లారం కు చెందిన స్నేహితులు రితీష్ కుమార్ జైస్వాల్, హిమాన్షు ఇద్దరూ కలిసి పూరి జగన్నాథ్ ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి వెళ్తూ గండిగూడెం చెరువు కట్ట రోడ్డుపై బైక్ అదుపుతప్పి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో రితీష్ కుమార్ జైస్వాల్ కు తీవ్రంగా గాయాలు కావడంతో మృతి చెందాడు. మృతుడు రితీష్ కుమార్ జైష్వాల్ తండ్రి సంజయ్ జైస్వాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏకే ఫౌండేషన్ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ అశోక్ నగర్ కాలనీ లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఫిరోజ్ వయసు 29 సంవత్సరాలు గత కొన్ని రోజులతో అనారోగ్యంతో బాధపడుతున్న ఫెరోజ్ కుడి చేయి ఇన్ఫెక్షన్ కావడం వలన చేయి కట్ చేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఫెరోస్ కుటుంబానికి ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ తన వంతు వైద్యానికి ఆర్థిక సహాయం మరియు బియ్యం సంచి రేషన్ సామాన్ అందించడం జరిగింది.

## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ : జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : టీజీపీఎస్సీ గ్రూప్ త్రీ పేపర్ 1 మరియు 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన టిజిపిఎస్సి గ్రూప్ త్రీ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి మరియు అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లు వేరువేరుగా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి పరీక్ష సమయానికి ప్రారంభం కావడానికి ఏమైనా సమస్యలు తలెత్తాయా, ఎన్ని గంటలకు పరీక్ష పేపర్లు పరీక్ష కేంద్రాలకు వచ్చాయి, ఎంతమంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ని పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడానికి ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తాయా అని పరీక్షల చీఫ్ సూపర్దెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు రూట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 న ఉదయం గ్రూప్ త్రీ పేపర్ 1 మరియు మధ్యాహ్నం పేపర్ 2 పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని అన్నారు. 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13401 మంది అభ్యర్థులను కేటాయించగా మొదటి పేపర్లో 55.35 శాతంతో 7420 మంది, రెండో పేపర్లో 55.27 శాతంతో 7412 మంది హాజరైనట్టు తెలిపారు. నేడు పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 8:30 నుండి 9:30 వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు నిర్ణిత సమయానికి వచ్చి ప్రశాంతంగా పరీక్షలను రాయాలని అన్నారు.

## హామీలు విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### -సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి




బెజ్జంకి,సూర్యన్యూస్:ఎన్నికలకు ముందు ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలిచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ వైఫల్యం చెందాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం 3వ మండల మహాసభకు ఆమదాల మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజలకు పాలకులు ఇచ్చిన హామీల అమలుకు రాబోయే రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు.కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వం నత్తనడకన కొనుగోళ్లు చేయడం,అంక్షలతో కోతలు విధించడం రైతులను మోసం చేయడమేనని అసహనం వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ మతోన్మాదంతో ప్రజల మధ్య చిచ్చు రేపుతోందని.లౌకిక వాదానికి,దేశ ప్రయోజనాలకు విఘాతమేనని హెచ్చరించారు.ఒకే దేశం..ఒకే ఎన్నిక విధానం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను,ప్రజాస్వామ్యంపై దాడికి ఊతం పోసి ధ్వంసం చేయడమేనన్నారు.కార్పొరేట్ సంస్థలకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను హరిస్తూ పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతోందని కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముందని సూచించారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటీకరణ, మతోన్మాద,సరళీకృత ఆర్థిక విధానాలు,ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో పూర్తిగా అమలు చేయాలని సూచించారు.లేని పక్షంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్,మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్,బొమ్మిడి సాయికృష్ణ,సంగ ఎల్లయ్య, బోనగిరి లింగం,బండి చంద్రయ్య,మద్ది మల్లేశం, బోనగిరి ప్రభాకర్,దుగ్యాని తిరుపతి,సత్తయ్య రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం,కవులు ప్రస్తుత సమాజానికి అవసరం

### :గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి




సిద్దిపేట:మేజర్ న్యూస్: కవులు,సాహిత్య రచనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని అవి ప్రస్తుత సమాజంలో చైతన్యం తెచ్చేందుకు దోహదపడుతాయని గ్రంథాలయ సంస్థ సిద్దిపేట జిల్లా చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నాలుగవ రోజున కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో గ్రంథాలయాలు,గ్రంథాలు,కవుల రచనలు,సామాజిక సేవా దృక్పథంతో రాసిన రచనలు సమాజానికి ఎంత అవసరమో వారి,వారి స్వీయ రచనల ద్వారా చదివి వినిపించారు సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రముఖ కవులు. అదే సందర్భంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో గ్రంథాలయాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి మాట్లాడుతూ సమాజంలో కవుల పాత్ర ఎంతో గొప్పదన్నారు.జిల్లాలో ప్రతి గ్రంథాలయంలో యువత చదివేలా రచయితలు కూడా చైతన్యం తేవాలన్నారు.కవులు కూడా గ్రంథాలయాల కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొనాలన్నారు. అందరి సహకారంతో గ్రంథాలయాలు అభివృద్ధిలోకి వస్తాయన్నారు.అనంతరం కవితా గానం చేసిన కవులకు సత్కారం అందజేశారు.ఈ కవి సమ్మేళనంలో కవులు ఐతా చంద్రయ్య, కొమురవెల్లి అంజయ్య,డాక్టర్ పొన్నాల బాలయ్య,అమ్మనా చంద్రారెడ్డి,ఉంద్రాళ్ళ రాజేశం, కొండిమల్లారెడ్డి,డాక్టర్ సిద్దెంకి యాదగిరి,ఎన్నవెల్లి రాజమౌళి, పప్పుల రాజిరెడ్డి,వంగ గాల్ రెడ్డి, మైముద్ పాషా,పెందోట వెంకటేశ్వర్లు,డబ్బికార్ సురేందర్, కోణం పర్శరాములు,డాక్టర్ బి.సుధాకర్,ఉప్పరపల్లి బాలచంద్రం,సుజాత ప్రసాద్, మిట్టపల్లి పర్శరాములు, నార్లాపురం రాములు,ఉప్పల ప్రభాకర్,నర్సింహారెడ్డి,కాముని సుధాకర్,గైని శ్రీనివాస్,యక్షగాన సంతోష్,శివకుమార్,సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు,దుడుగు నాగలత,శ్రద్దానందం,లద్ద అశోక్,భిక్షపతి,చీకోటి రాములు,గ్రంథపాలకులు దాసరి రాజు,కే.రాజు,ఉమాపతి గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ చర్చి సందర్శించిన చార్లెస్ వాకర్ కుటుంబీకులు

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ : చారిత్రాత్మక నిర్మాణంతో రూపుదిద్దుకున్న మెదక్ మహా దేవాలయం(చర్చి) నిర్మాత చార్లెస్ వాకర్ పాస్నేట్ కుటుంబీకులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మెదక్ చర్చి ప్రతినిధులు స్వాగతం పలికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. చార్లెస్ వాకర్ పాస్నెట్ సోదరి మెదక్ చర్చిలో ఏడు మెట్ల ఆల్టర్ నిర్మించారు. చర్చిని సందర్శించి ప్రార్థనలు చేసిన వారిలో ఎలిజబెత్, జూలియా, మిచేల్, కారోల్, ఫ్రాంక్లిన్ ఉన్నారు. చర్చిలో గురువులు ప్రార్థనలు నిర్వహించి సత్కరించారు.



## దొరికిన ఫోన్ ను అప్పగించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ మల్లేశం



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ మల్లేశం ఆదివారం స్థానిక రైతు బజార్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తుండగా మెబైల్ ఫోన్ రోడ్డుపై పడిపోవడాన్ని గమనించి దానిని తీసుకొని చూడగా వన్ ప్లస్ మొబైల్ ఫోన్ అని గుర్తించి ఆ ఫోన్ ఎవరిదని చుట్టుపక్కల వారిని విచారించగా ఎవరూ కూడా స్పందించక పోవడంతో వెంటనే సీసీ కెమెరాల ద్వారా నమోదైన రికార్డ్ ను పరిశీలిస్తే మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తిని గుర్తించి నూతన టెక్నాలజీతో మొబైల్ పోగొట్టుకున్న లక్విందర్ సింగ్ పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించి తనను రైతు బజారు వద్దకు పిలిపించి లక్విందర్ సింగ్ కు ఫోన్ అప్పగించారు కానిస్టేబుల్ మల్లేశం.అడ్రస్ కనుక్కొని ఫోను అప్పగించినందుకు సదరు బాధితుడు సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి వెలిమ సంక్షేమ సంఘం కార్తీకమాసం వనభోజనాలు



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : బిసి వెలిమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రాపురం పట్టణం బీహెచ్ఈఎల్ జూనియర్ కాలేజీ ఆవరణలో కార్తీకమాసం వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. వన భజన కార్యక్రమానికి బిసి వెలిమ సంఘం పెద్దలు ఎగిరెడ్డి పాపారావు, గురు అప్పారావు, దత్తి కృష్ణమూర్తి లతో పాటు ఐఐటి రామయ్య ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, సీఐ రామనాయుడు, కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ నాగరాజ్, ప్రముఖులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమంలో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది హాజరయ్యారు. అలాగే ప్రముఖ టీవీ సీరియల్ నటుడు దత్తి రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ... కార్తీక మాసం వన భోజనాలు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వనభోజనాల సందర్భంగా ప్రతి ఒక్కరు కలుసుకొని, వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని వారు సూచించారు. మనమందరం ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉంటూ బిసి వెలిమ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెలిమ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొగ్గా అప్పలనాయుడు, జనరల్ సెక్రటరీ కిలపర్తి అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడు వంగపండు దుర్గారామ్, ట్రెజరర్ జగదీష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా,సఖి సెంటర్లను సందర్శించిన జడ్జి

సిద్దిపేట:మేజర్ న్యూస్: భరోసా,సఖి సెంటర్ల సేవలు అభినందనీయమన్నారు



సిద్దిపేట జడ్జి స్వాతి రెడ్డి.శనివారం సిద్దిపేటలోని స్థానిక భరోసా,సఖి సెంటర్లను సందర్శించారు జడ్జి స్వాతి రెడ్డి.సెంటర్ లోని వారి బాగోగులు తెలుసుకోవడంతో పాటు సెంటర్ నిర్వాహకులు అందిస్తున్న సేవలను అడిగి మరీ తెలుసుకున్నారు అనంతరం రిజిస్టర్ పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్,సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి,చైర్ పర్సన్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సాయి రమాదేవి ఆదేశాల మేరకు ఈ సెంటర్లను సందర్శించానని తెలిపారు.ఈ సందర్భంగా సెంటర్ల లోని గదులను వాటి పరిసర పరిశుభ్రతలను పరిశీలించారు.గదుల పరిశుభ్రత పట్ల హర్షం వ్యక్తం చేసి సెంటర్ ను ఎప్పటికీ ఇలాగే శుభ్రంగా కాపాడుకోవాలని సూచించారు.అలాగే భరోసా,సఖి సెంటర్లో ఆశ్రయం పొందుతున్న వారికి ఇచ్చే మాత్రలు ఎప్పటికప్పుడు తేదీలను పరిశీలించి మరీ ఆయా మాత్రలను వాడాలని సూచించారు.సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ప్రతిమ,అరుణ,లీగల్ కౌన్సిల్లర్స్,భరోసా సెంటర్ల సిబ్బంది వినోద,సౌమ్య ,న్యాయ సేవ సిబ్బంది శ్రీనివాస్, నిఖిల్,ముజీబుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మికతనికి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జిల్లా జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు.టిజిపిఎస్సి నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను ఆయన అనుసరించారు. తన సెల్ ఫోన్ను వాహనంలోనే వదిలి వెల్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 19 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3 సబ్జెక్ట్ ల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే 18వ తేదీన ఉదయం ఒకపరీక్ష ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. 5,867 అభ్యర్థులకు గాను గ్రూప్ - 03 పరీక్షలకు ఈరోజు ఉదయం 3,187 హాజరు కాగా 2,680 మంది అనివార్య కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని,54.32% నమోదయిందని తెలిపారు.5,867



అభ్యర్థులకు గాను గ్రూప్ - 03 పరీక్షలకు ఈరోజు మధ్యాహ్నం 3,184 హాజరు కాగా 2,683 మంది అనివార్య కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని,54.27% నమోదయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి

# పట్టణంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు-2024



మెదక్ మేజర్ న్యూస్ :ప్రతినిధి...మెదక్ పట్టణంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు-2024 నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాలు 2024 సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాలు మెదక్ పట్టణంలో హెచ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు రేపు సాయంత్రం 05 గంటలకు. నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ద్వారా 06 గ్యారెంటీల పథకాల అమలు సంబంధించి 80 మంది కళాకారులచే ఆట పాటలు కళా రూపంలో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల సమగ్ర సమాచారం ముఖ్య అతిథుల ప్రసంగం ఉంటుందన్నారు.స్థానిక మంత్రులు శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కాగలరని ఆయన కోరారు.

# కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు

## హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

**గ్రూప్ -03 పరీక్షలకు , సమగ్ర కుటుంబ సర్వే కు విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -3 పరీక్షలకు, సమగ్ర కుటుంబ సర్వే సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు ప్రజలందరూ రేపు కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు.



# పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ అనురాధ

**- జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలు - పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు - సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్ ఎన్సాన్ పల్లి, తదితర పరీక్ష కేంద్రాలను ఆదివారం రోజున సిపి అనురాధ క్షేత్రస్థాయి-ంలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ గ్రూప్ త్రీ ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీపి మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.




# రైతు సంక్షేమమే ధ్యేయం

## -కొనుగోలు కేంద్రం పరిశీలనలో ఎమ్మెల్యే



బెజ్జంకి,సూర్యన్యూస్: రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని.రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించి పరిశీలించారు ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడోద్దని పేర్కొన్నారు.రైతుల తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావు, కార్యదర్శి వెంకటయ్య,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్లు పోచయ్య,మల్లేశం, కుమార్,రాజు,శ్రీనివాస్, ప్రభాకర్,శరత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కోఆర్డినేటర్గా

## బండోజు నరసింహ చారి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కోఆర్డినేటర్ గా సిద్దిపేట ప్రాంతానికి చెందిన బండోజు నరసింహ చారి ని నియమించినట్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాక అధ్యక్షులు డాక్టర్ చింతపట్ల వెంకట చారి శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు . ప్రస్తుతం బండోజు నరసింహ చారి స్కూల్ అసిస్టెంట్ హిందీ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణరావుపేట నందు పనిచేస్తున్నారు. దీనికి సంబంధించిన నియామక దువపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండోజు నరసింహ చారి మాట్లాడుతూ తెలుగువారిలో ఉన్న ప్రతిభా, పాటవాలను గుర్తించి వారికి ఒక గుర్తింపు తేవాలన్న ఉద్దేశంతో ఏర్పాటైన సంస్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చింతపట్ల వెంకటాచారి సంస్కృతి సాంప్రదాయాలను, తెలుగువారి కట్టుబొట్టు, తెలుగు పండుగలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి వేదికగా ఈ రికార్డ్స్ నిలుస్తున్నాయన్నారు. సంగీత, సాహిత్య ,నృత్యము ,క్రీడలు యోగ ఏదైనా ప్రత్యేకంగా చేయగలిగితే వారికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ నుండి అవార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇలా చేయాలని ఆసక్తి ఉన్నవారు దాదాపు 15 రోజుల ముందు సంప్రదించగలరని తెలిపారు. పూర్తి వివరాలకు 9849315321 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# సిఎమ్ సహాయానిది నిరుపేదలకు వరం

## టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ ఆరో వార్డు శ్రీ కృష్ణ నగర్ కాలనీ పేద కుటుంబానికి చెందిన కిర్పాల్ సింగ్ దంపతుల కుమారుడి గుండె సర్జరీ నిమిత్తం చికిత్సకు డబ్బులు లేకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ వార్డ్ కౌన్సిలర్ గుండు రవి లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలి : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు




దుందిగల్ మేజర్ న్యూస్ : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని, గెలిచినవారు ఓడిన వారిని.. హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ వారు నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెరరేషన్ కప్ 2024 చాంపియన్ షిప్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ పోటీ కార్యక్రమంలో విజేత లుగా నిలిచిన విద్యా ర్థుల కు మెడల్స్, సర్టిఫికెట్లను వా రికి అంద జేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలువు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిన్ స్విమ్మింగ్ జనరల్ సెక్రటరీ దినేష్ రాజారియా, బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ డైరెక్టర్ విజయ్, పాక్స్ ఛైర్మన్ మిద్దెల బల్ రెడ్డి, బౌరంపేట్ కౌన్సిలర్లు నాచారం మురళి యాదవ్, విషు వర్ధన్ రెడ్డి, సినియర్ నాయకులు సురేందర్ రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా కార్తీక వనభోజనాలు : శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్తీక వనభోజన ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక వనభోజనాలు కోలాహలంగా జరుగుతున్నాయని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటి కాలనీ లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వి.ఎం.ఆర్ కావు సేవా సమితి వారి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక వనభోజనం కావు కులసంఘం ఐక్యతను చాటిందన్నారు. ఇతర కులాల మాదిరి కావు కులస్థులు అన్ని రంగాలలో ముందుండాలని పిలువునిచ్చారు. ఏదైన సమస్య వచ్చిన అందరు కలిసికట్టుగా పోరాటం చేయాలని శ్రీశైలం గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లింగం రవి బిఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్, ఎస్ అర్జున్, చిన్న మణికంత, కోట సుధాకర్, కోట రామ్మోహన్, సతీష్, కిషోర్, వెంకట్, కావు సంఘ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహా అన్నకూట్ మహోత్సవ్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద, భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల

**● సత్యం శివం సుందరం గౌ నివాస్‌లో నిర్వహించబడింది ● ధర్మరాజ్ రాంఖా 84 సంవత్సరాల వయస్సులో ఉన్న వన్-మ్యాన్ ఆర్మీ ఇప్పటికీ అదే పాత ఉత్సాహంతో మరియు స్ఫూర్తితో ఆవులకు సేవ చేస్తున్నాడు, 6000 పైగా ఆవులకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వాటిని రాచరికంగా చూస్తాడు, వాటికి గౌరవప్రదమైన జీవితాన్ని ఇస్తున్నాడు**





హైదరాబాద్, మేజర్‌న్యూస్: దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మరియు భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల (ఆవు ఆశ్రయం) సత్యం శివం సుందరం గౌ నివాస్ నగరంలో గగన్పహాడ్లోని ఉమ్దా నగర్లో మహా అన్నకూట్ మహోత్సవ్ నిర్వహించింది వేలాది మంది ఆవు ప్రేమికులు/జంతు ప్రేమికులు మరియు భక్తులు రోజంతా ఈ వేడుక పాల్గొన్నారు అన్నకూట్ పండుగను కొత్త ఆరంభంగా జరువుకుంటారు. 'అన్నకూట్' యొక్క సాహిత్యపరమైన అర్థం ఆహార పర్వతం. ఇది దేవునికి ఆహార నైవేద్యాన్ని మరియు దానిని తయారు చేయడంలో ఉన్న ప్రేమ మరియు భక్తిని సూచిస్తుంది. ఎంతో ప్రేమతో, భక్తితో తయారుచేసిన అనేక రకాల ఆహార పదార్థాలను భగవంతుడికి సమర్పించారు.ఏ సందర్భంగా పండిట్ శ్రీ హరిశ్చంద్రజీ కులకర్ణి మహాలక్ష్మీ పంచకుండియ మహాయజ్ఞం నిర్వహి ంచారు, శ్రీ అనిరుద్ధ్జీ మధురమైన భజనలు ఆలపి ంచారు .గోశాలను 24 సంవత్స రాల క్రితం 84 ఏళ్ల శ్రీ ధర్మమాజ్ రాంఖా స్థాపించారు. నగల వ్యాపారానికి స్వస్తి పలికి , గోవుల సంరక్షణకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఇది 8 ఎకరాల స్థలంలో ఉన్న 6000 కంటే ఎక్కువ ఆవులు, దూడలు మరియు ఎద్దులకు (అన్నీ కబేళాల నుండి రక్షించబడ్డాయి) ఆశ్రయం కల్పిస్తుంది, 80, 000 చదరవు అడుగుల షెడ్లలో ఈ ఆవులు ఉన్నాయి. దీనికి రెండు గౌశాలలు ఉన్నాయి- గగన్పహాడ్లో సత్యం శివం సుందరం గౌ నివాస్ మరియు బుర్జుగడ్డ వద్ద సత్యం శివం సుందరం గౌకేంద్ర. ఇక్కడి గోవులకు రాజభోగాలు ఇస్తారు. వాటి పాలను దూడలకు వదిలివేస్తారు . ఆవు పేడను రైతులకు జీవ ఎరువుగా చాల సరసమైన ధరకు అందజేస్తారు.ఇది మొత్తం భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న ఆవు ఆశ్రయం. వీరి సంరక్షణకు 100 మందిని నియమించగా, నెలకు రూ.70 లక్షలు రన్నింగ్, మెయింటెయిన్కు వెచ్చిస్తున్నారు. 84 ఏళ్ల ధరమ్ రాజ్ రాంఖా ఒక వ్యక్తి సైన్యం, భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన జంతు గోవును రక్షించే లక్ష్యంతో, కబేళాల నుండి మృాఎత్యువు దవడల నుండి రక్షించడం మరియు రెండు గోశాలలను నడువుతూ, గత 24 సంవత్సరాలుగా 6000 ఆవులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. సూత్రప్రా యంగా, ధరమ్ రాజ్ రాంకా గత 24 సంవత్సరాలుగా పాదరక్షలు ధరించడం మానేశారు. చలికాలం లో సైతం పాదరక్షలు దహరించకుండా తిరుగుతూ ఉంటాడు, ఆటోలోనే ప్రయాణిస్తున్నాడు.



# పలు శుభకార్యాలకు విచ్చేయాలని ఎమెల్సీ శంభీపూర్ రాజుకి ఆహ్వానాల వెల్లువ



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలు శుభ కార్యాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# మంత్రి శ్రీధర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః మంత్రి దుద్దిళ్ల శ్రీ ధర్ బాబును వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన మంత్రి కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారని కార్పోరేటర్ తెలిపారు.

# బి.జె.పి.పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.జె.పి.పార్టీలో చేరేందుకు యువత ఎంతో ఉత్సాహంగా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని,నేటి పరిస్థితుల్లో దేశానికి శ్రీరామరక్షగా నిలిచేది కేవలం బి.జె.పి. పార్టీ ఒక్కటేనని,దేశానికి,దేశ ప్రజలకు రక్షణ కల్పిచేదికూడ బి.జె.పి.పార్టీయేఅని బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీ అన్నారు. ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని భోజగుట్టలో పార్టీ తరపున ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేవర వంశీ ప్రత్యేకంగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనిల్,విజయ్ లతోకల్సి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు,మైనార్టీల గొంతెమ్మ కోర్రేలు తీర్చేందుకు ఏమాత్రం వెనుకడుగు వేయదని, అదే బి.జె.పి. పార్టీ అలా కాదని, కేవలం దేశ రక్షణ,ప్రజల భద్రతను పట్టించుకుంటుందని ఆయన గుర్తు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడి లక్ష్యం కేవలం భారతదేశాన్ని విశ్వ గురువుగా తీసుకెళ్ళడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన చెప్పారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధినేతలు ఇష్టంవచ్చిన విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని,వీరి వ్యాఖ్యలపట్ల దేశ ప్రజలుసైతం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# అందోల్ లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ప్రారంభం

**- తొమ్మిదిన్నర సంవత్సరాల నిరంకుశ పాలనలో ప్రజలు మగ్గిపోయారు. - కుటుంబ పాలనలో పరిష్కారం కాని ఎన్నో సమస్యలు ప్రజాపాలనలో పరిష్కారమయ్యాయి. - కుటుంబ పాలనలో రాష్ట్రము అప్పుల పాలైంది. - ప్రజా ప్రభుత్వం 11 నెలల్లో 56 వేల కోట్ల అప్పు తీర్చింది. - ప్రజా పాలనలో జాబ్ క్యాలెండర్ అమలు అవుతున్నది. - నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. -ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే. - కుట్రలు కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూడడం బిఆర్ఎస్ నైజం. - 10 సంవత్సరాలలో పెరుగని మిస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుంది. - విద్య, వైద్య సౌకర్యాల మెరుగుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ. -త్వరలో జిల్లాకు ఒక నర్సింగ్ కళాశాల ఏర్పాటు. - రూ.168 కోట్లతో సింగురు పంట కాలువలకు సిమెంటు లైనింగ్ పనులు త్వరలో శంకుస్థాపన. -త్వరలో వట్పల్లిలో 50 - కోట్లతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు ప్రారంభం**



సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి..ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది పాలన పూర్తికాకముందే ఇచ్చిన గ్యారెంటీల్లో మెజారిటీ గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు -2024 భాగంగా అందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేటలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. 9 ఏళ్ల కుటుంబ పాలనలో రాష్ట్రంలో ఊబి లో కోరికపోయిందన్నారు. సుమారు 7:30 లక్షల కోట్ల అప్పు తెలంగాణ ప్రజలపై బిఆర్ఎస్ ప్రభుత్వం మోపిందన్నారు. కల్లబొల్లి మాటలతో, మాటల గారడీలతో కాలం వెళ్ళబుచ్చింది తప్ప ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గత ప్రభుత్వంలో అమలు కాలేదు అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ లో పది సంవత్సరాల క్రితం శస్త్ర చికిత్సల ధరలు నిర్వహించగా ఇప్పటివరకు అవే ధరలు ఉండడంతో కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ లో వైద్యం చేయడానికి గత ప్రభుత్వంలో నిరంకరించాయన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే శస్త్ర చికిత్సల ధరలను పెంచి ఆరోగ్యశ్రీ కింద రూ 10 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక నానా ఇబ్బందులు పడ్డ, గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చాయన్నారు డీఎస్సీలో కొత్త టీచర్లు వచ్చారన్నారు. విద్యార్థులకు మిస్ చార్జీలు పెరిగాయని కాస్మెటిక్ ఛార్జీలు పెరిగాయని దీంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రభుత్వం చేసిన రూ 56 వేల కోట్ల అప్పులను తీర్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణలో భూసంస్కరణలు అమలయ్యాయి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయన్నారు. గత ప్రభుత్వం అమలు చేయని ఎన్నో సంక్షేమ పథకాలను 11 నెల లలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతున్నారు. రూ రెండు లక్షల రుణమాఫీని ఇక కాలంలో అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని. త్వరలో మిగిలిపోయిన రైతులకు కూడా రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యం లో ప్రజా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నది అన్నారు. త్వరలో రైతులకు రైతు భరోసా సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బి ఆర్ ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు శాంతికాముకులని గత ప్రభుత్వంలో 960 రోజులు నిరసన దీక్షలు చేపట్టి మల్లన్న సాగర్ భూ బాధితులు శాంతితో పద్ధతిలో నిరసనలు తెలపడం ద్వారా, కోర్టుల ద్వారా ప్రభుత్వం తలవంచి రూ.12 లక్షల నష్టపరిహారం దక్కించుకున్నారన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగూరు డ్యాం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు భూములు , పునరావాస గ్రామాలు , దేవాలయాలు, బడులు, ఇండ్లు నిర్మించి నా ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. సింగూరు నీళ్లు జిల్లాకే దక్కాలని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జిల్లాలో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గత కాంగ్రెస్ ప్రభుత్వం 160 కోట్లతో సింగూరు వరద కాలువలను తవ్వించి పంట పొలాలకు సింగూరు జలాలు అందించింది అన్నారు.త్వరలో సింగూరు కాలువల కాంక్రీట్ లైనింగ్ పనుల కోసం రూ. 160 కోట్లతో పనులకు శంకుస్థాపన చేసే పనులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని వట్పల్లిలో మార్కెట్ యార్డు ఏర్పాటయింది అన్నారు. ప్రస్తుతం వట్టిపల్లిలో 30 పడగల ఆసుపత్రి మంజూరు అయినట్లు తెలిపారు. రూ.160 కోట్లతో బోరంచ బొగ్గులపల్లి ఎత్తిపోతల పథకాలు చేపట్టడం ద్వారా ఆందోల్ నారాయణఖేడ్ నియోజకవర్గం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణానికి అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తికాకముందే ప్రభుత్వంపై బీఆర్ఎస్ కుట్రలు పన్నుతున్నదన్నారు. లంగిచర్ల దాడి సంఘటన ఇందుకు నిదర్శనం అన్నారు. కలెక్టర్ పై దాడి చేసి కుట్రపూరిత రాజకీయాలు చేయడం బి ఆర్ ఎస్ నాయకులకి చెల్లింది అన్నారు. లంగిచర్ల దాడికి సంబంధించి కొంతమంది నాయకులు ఢిల్లీకి పోయారని ఢిల్లీకి పోయి కేసులు మాఫీ కి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గుండాయిజాన్ని అబద్ధాలను రౌడీయిజాన్ని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో తెలంగాణలో అనేక మార్పులు తీసుకురాబోతున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. త్వరలో తెలంగాణ రైతులకు రైతు భరోసా ప్రభుత్వం అందించనుంది అన్నారు. కాంగ్రెస్కు జవాబుదారి తన 33 సంవత్సరాల రాజకీయ జీవితంలో



గెలిచినా ఓడిన ఈ ప్రాంతంను పార్టీని వీడలేదు అన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అనేక మార్పులు



తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఇందుకోసం అనేక సంస్కరణలు అమలు చేయనున్నట్లు విద్య వైద్య సౌకర్యాల మెరుగు కోసం విప్లవాత్మక మార్పులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కో మెడికల్ కళాశాల ప్రారంభించడంతోపాటు ప్రతి జిల్లాకు ఒక నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనట్లు రాష్ట్రంలో త్వరలో 16 జిల్లాలలో నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు కానున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రజా పాలనను ప్రజాపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలంలో ఎన్నో రకాల సంక్షేమ పథకాలను మన చేసింది అన్నారు గత ప్రభుత్వంలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. నిరంకుశ పాలనలో ప్రజలు మగ్గిపోయారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన 6 గ్యారంటీలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. గత పది సంవత్సరాల లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ రాయితీ రాలేదు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నది అన్నారు. ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా పథకంలో భాగంగా ఒక అంతర్జాతీయ స్థాయి సమీకృత గురుకుల పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పై ప్రజా పాలనపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ . పి.సంజీవరెడ్డి, పి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, లక్ష్మి శేషారెడ్డి జగన్మోహన్ రెడ్డిలు, జహీరాబాద్ మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి , జగ్గారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్-19కు గీతం విద్యార్థి ధనుష్ ఎంపిక

## కూచ్ బెహార్ ట్రోఫీ 2024-25కు రాష్ట్ర క్రికెట్ జట్టులో స్థానం



పటాన్ చెరు మేజర్ న్యూస్..గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ బీటెక్ (సీఎస్ఈ) ద్వితీయ సంవత్సరం విద్యార్థి అన్నెం దేవి ధనుష్ ప్రతిష్టాత్మకమైన కూచ్ బెహార్ ట్రోఫీ-2024-25 సీజన్ లో పాల్గొనేందుకు అండర్-19 ఆంధ్ర రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. దేవి ధనుష్, ప్రతిభావంతులైన కుడి చేతివాటం (రైట్ హ్యాండ్) బ్యాట్స్ మన్. దాదాపు తొమ్మిదేళ్లుగా తన క్రికెట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, ప్రస్తుతం హైదరాబాద్ లోని ప్రఖ్యాత ఎం.ఎస్.కే. ప్రసాద్ అంతర్జాతీయ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ధనుష్ అంకితభావం, కృషి ఫలించి, రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇటీవలి అండర్-19 జిల్లా మ్యాచ్ లలో ధనుష్ అసాధారణమైన ప్రతిభను కనబరిచి, కృష్ణా జిల్లా తరఫున అత్యధిక పరుగులు చేశాడు. గీతం విశ్వవిద్యాలయం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ గస్టో-2023-24లో ఉత్తమ బ్యాట్స్ మెన్ అవార్డును పొందాడు. అండర్-14 రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్ లో ఆకట్టుకునే ప్రదర్శన చేసి, అండర్-16 జోనల్ మ్యాచ్ లకు



చేరుకోవడం, క్రీడలో ధనుష్ సామర్థ్యాన్ని మరింత పెంచింది.ధనుష్ విజయాలను విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ప్రసంశించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్రీడలు-ఎన్.సీ.సీ. డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ ఉపాధ్యాయ్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, మేనేజర్ కే.వీ.తపస్వి తదితరులు, ధనుష్ మరిన్ని విజయాలను సాధించాలని అభిలషించారు.

# ఈనెల 19న జరిగే మండల మహాసభను జయప్రదం చేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్: ఈనెల 19న మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో నిర్వహించే సిపిఎం పార్టీ మద్దూరు మండల మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఎండి షఫీ అన్నారు. ఈ సందర్భంగా ధర్మారం సలకాపూర్ మర్మాముల గ్రామాలలో హమాలీ కార్మికులను కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 19న నిర్వహించే మండల మహాసభకు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటాలు నిర్వహించింది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యల పట్ల పోరాటాలు నిర్వహిస్తూ అండగా నిలిచేది ఎర్రజెండా నేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అమాలి కార్మికులు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంతుల మదన్ మోహన్ జయంతి



సిద్దిపేట:మేజర్ న్యూస్: అనంతుల మదన్మోహన్ లేని లోటు కాంగ్రెస్ పార్టీలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు మార్క సతీష్ కుమార్.మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యేగా సేవలందించిన అనంతుల మదన్మోహన్ 93వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక సిద్దిపేట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మదన్ మోహన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా,రాష్ట్ర నాయకులతో కలిసి మదన్ మోహన్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు మార్క సతీష్ కుమార్.ఈ సందర్భంగా భారీ అన్నదాన సేవా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ అనంతుల మదన్మోహన్ 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని మదన్ మోహన్ అంటే సిద్దిపేట,సిద్దిపేట అంటే మదన్ మోహన్ అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ తరపున విశేషమైన సేవలు అందించి సిద్దిపేట ప్రజల్లో తిరుగులేని నాయకుడిగా 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా,మంత్రిగా సిద్దిపేట ప్రాంత ప్రజలకు సేవ చేశారని తెలిపారు.ఆయన హయాంలో దాదాపు పదిహేను వేల మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించారని వంద పడకల ఆసుపత్రి,ప్రతి మండలానికి పశు వైద్యశాలలు,నాణ్యమైన విద్యుత్ సరఫరా,రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి అభివృద్ధి కార్యక్రమం మదన్ మోహన్ ఆధ్వర్యంలోనే జరిగిందని అటువంటి మహా నాయకుడు లేని లోటు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీలో కనిపిస్తుందని మదన్ మోహన్ సేవలను గుర్తు చేసుకున్నారు.మదన్ మోహన్ ఆశయ సాధన మేరకు పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా శ్రమించి సిద్దిపేట గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగుర వేయాలని ఆ రోజే మదన్ మోహన్ ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.వచ్చే జయంతి లోపు సిద్దిపేటలో మదన్ మోహన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దాస అంజయ్య,నాయిని నరసింహారెడ్డి,రోహిన్ రెడ్డి, రామచందర్ గౌడ్,నర్సింగ్ యాదవ్, బింగి యాదగిరి,మల్లేశం,జిగురి మారుతి,వెంగళ సుధీర్,అశోక్, లడ్డు,వర్ధన్,పుల్లూరు మాజీ ఎంపిటీసీ సంతోషి,స్నేహ,స్రవంతి, పిడిశెట్టి నర్సింలు,వెంగళ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికులతో తెలంగాణ కార్మికులకు ఉపాధి కరువు

**- హక్కుల సాధన కోసం ఈ నెల 20 నుంచి సమ్మె బాట -టిబిఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం**



సిద్దిపేట:మేజర్ న్యూస్: వలస కార్మికుల మూలంగా తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికులకు ఉపాధి కరువైందని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టిబిఎన్ ఆర్ కే ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఒరిస్సా,ఛత్తీస్ ఘఢ్, బీహార్,మధ్య ప్రదేశ్,రాజస్థాన్ ప్రాంతాలకు చెందిన వలస కార్మికులను వారి వారి సొంత రాష్ట్రాలకు పంపించి తెలంగాణ ప్రాంత కార్మికులకు పని కల్పించాలనే డిమాండ్ తో ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదట ఈనెల 20న వరంగల్ సన్నాహక సభ నిర్వహిస్తున్నామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సభలు నిర్వహించ తల పెట్టినట్లు చెప్పారు. సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ రంగాల కార్మికులు హాజరు కావాలని పిలుపు నిచ్చారు.కార్మిక వెల్ఫేర్ బోర్డుకు కార్మికుడినే చైర్మన్ గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల 55 సంవత్సరాలకు ఫెన్షన్, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడి కుటుంబానికి పది లక్షల రూపాయలు భీమా అందించాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల కార్డును జీవిత పర్యంతం కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిబిఎన్ ఆర్ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్,రాష్ట్ర కార్యదర్శి పర్మరాములు,సంఘం ప్రతినిధులు తోట్ల నర్సింలు,తోట్ల కిషన్,నూకల ఎల్లం,దరిపల్లి ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఉన్నత విద్యలో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుంది

## జిల్లా విద్యాధికారి రాధా కిషన్

చేగుంట :మేజర్ న్యూస్ ::క్రీడలలో ప్రావీణ్యం సంపాదించిన క్రీడాకారులకు ఉన్నత విద్యలో, ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుందని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. శనివారం చేగుంటలో మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి 14 సంవత్సరాలలోపు బాలబాలికల పాఠశాలల క్రీడా సమాఖ్య నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ఆయన చేగుంటలోని ఆదర్శ పాఠశాలలోని క్రీడా ప్రాంగణంలో ప్రారంభించారు. అంతకుముందు ఆయన క్రీడాజ్యోతిని వెలిగించారు. క్రీడాకారులకు ఉత్సాహాన్ని అందిస్తూ వాలీబాల్ ను సర్వే చేసి క్రీడలను ఆరంభింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుతో పాటు క్రీడలకు విద్యార్థులు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ, పాఠశాలలలో పి.ఈ.టిలను నియమించిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న ప్రావీణ్యతను వెలికి తీసి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులందరికి ఆయన అభినందనలు తెలిపారు. తాము ప్రదర్శించిన ప్రావీణ్యత ఆధారంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు భారతదేశంలో రాష్ట్ర కీర్తి పతాకాన్ని వెలిగేలా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. గెలుపు ఓటములు సహజమైన ఓడిన వారు తిరిగి గెలుపు కోసం పట్టుదలతో శ్రమించాలన్నారు. ఈ క్రీడలలో రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల క్రీడాకారులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. మాజీ ఎంపీపీ మాస్ల శ్రీనివాస్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి లు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి



వాలీబాల్ పోటీలు చేగుంటలో నిర్వహించడం అభినందనీయమన్నారు. చేగుంట వివిధ క్రీడలకు పెట్టింది పేరుగా నిలిచిందని, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు చేగుంటలో ఉండడం గర్వకారణం అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలుగుతూ చేగుంటలో నిర్వహించే క్రీడలను విజయవంతంగా పూర్తిచేసేలా సహకరించాలన్నారు. ఈ క్రీడలు నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. చేగుంటలో గిరిజన గురుకుల క్రీడా పాఠశాల ఉండడం కూడా చేగుంటకు గర్వకారణమన్నారు. అధికారులు, పీడీలు క్రీడలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీటి జిల్లా సంఘం అధ్యక్షులు నాగరాజు ,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, మండల విద్యాధికారి నీరజ, రాష్ట్ర ఎస్జీఎఫ్ అధ్యక్షులు రామ్ రెడ్డి, రాష్ట్ర యోగ, రగ్బి క్రీడల కోచ్ కర్ణం గణేష్ రవికుమార్, పీఈటీలు నరేష్, శారద, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న తలపెట్టిన సంకల్ప దీక్షను జయప్రదం చేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల 30న చర్యల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తలపెట్టిన సంకల్ప దీక్షను జయప్రదం చేయాలని చేర్యాల జేఏసీ రాజకీయ పార్టీల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త పుర్మ ఆగం రెడ్డి అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో జేఏసీ కన్వీనర్ రామడుగు బాలరాజు అధ్యక్షతన జేఏసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా జేఏసీ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈనెల 30న చేర్యాల పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన సంకల్ప దీక్షకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్ష కార్యదర్శులు మేక మల్లేశం, ఊట్ల శ్రీధర్ రెడ్డి, కన్వీనర్లు మోకు ఉదయ్ రెడ్డి, జంగిలి యాదగిరి, పాకాల ఇసాక్, బస్వగల్ల సిద్దయ్య, నాయకులు బొప్పే నాగయ్య, ఎఫ్ఎం షౌకత్ హలీ, తాజ్ మహమ్మద్, పసి అహ్మద్, ముంతాజ్ హుస్సేన్, గుండె గోని లలిత మల్లేశం, వేల్పుల ప్రకాశం, గుండె గోని మల్లేశం పండుగ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 24 న వీరశైవ లింగయత్ సమాజం ఆధ్వర్యంలో కార్తీకమాస వనబోజనాలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ :జిల్లా వీరశైవ లింగయత్ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మరియు కార్తీకమాస వనభోజనాలు ఈనెల 24న జెఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఉంటాయని బస్వరాజ్ తెలిపారు. కార్తీక మాస వనభోజనాలకు వీరశైవ లింగయత్ లందరూ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయగలరని అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీసు సంతోష్ పాటిల్, యూత్ అధ్యక్షులు కంది మల్లికార్జున్, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, మద్దూర్ పోలీసుల దాడులు



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరాన్ పల్లి గ్రామ శివారులో శనివారం కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మద్దూర్ పోలీసులు వెళ్లి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించినట్లు మద్దూర్ షేక్ మహబూబ్ తెలిపారు. సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం బైరాన్ పల్లి గ్రామానికి చెందిన మేడిచెల్మి రాములు, నారదాసు సందీప్, కోల విజయకుమార్, రాగుల వేణు, పుప్పాల సాంబరాజు అను వ్యక్తులు బైరాన్ పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతుండగా దాడులు నిర్వహి ంచి ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2040 రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో ఫామ్ హౌస్లలో ఇళ్లల్లో పేకాట ఆడిన బహిరంగ ప్రదేశాలలో జూదం మరే ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్ 87 12667445, 8712 66 7446, 871266 7447 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు ఆర్.ఎస్.ఐ సాయి ప్రసాద్, నిల్ కుమార్ మద్దూర్ పోలీసులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.